ఏ వీధి చూసినా.. అంతా చెత్తే !

- గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్య పనులు
- ఇంకా విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు
- వైద్య శిబిరాలు లేక ప్రైవేట్‌ను ఆశ్రయిస్తున్న రోగులు

కొండపి:

సీజనల్ వ్యాధులు ప్రజలను వదలడం లేదు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు ఎక్కడా జరగడం లేదు. ఏ వీధి చూసినా చెత్త, చెదారాలు దర్శనమిస్తున్నాయి. కొండపి మండలాల్లోని గ్రామాలు జ్వరాలతో అల్లాడుతున్నాయి. గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో విషజ్వరాలు దాడి చేస్తున్నాయి.


కొండపి బస్టాండ్ కాల్వలో పడేసిన వ్యర్థాలు


మూగచింతల గ్రామంలో రోడ్డు పక్కన నిలిచిన మురుగు నీరు

కీళ్ల నొప్పులు, జ్వరం, టైఫాయిడ్, డెంగీ, చికున్ గున్యా లక్షణాలతో ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. వైద్యాధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన గ్రామాల్లో అధికారులు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం లేదు. దీంతో చాలా మంది రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.

నామమాత్రంగా వైద్య శిబిరాలు..

వాతావరణంలో మార్పులు చేసుకున్నాయి. ఈస్థితి మీద ప్రజలు అవగాహన కల్పించాల్సి ఉన్న వైద్య, ఆరోగ్య శాఖ పట్టించుకోవడం లేదు. సీజన్ ఆరంభంలోనే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి. జ్వరాల బారిన పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలి. కాని అవేవి గ్రామాల్లో కనిపించిన దాఖలాలు లేవు.

దారుణంగా ఉన్న పారిశుద్ధ్యం..

మండలంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం చాలా దారుణంగా కనిపిస్తోంది. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాలు వేయడం, మురికి కాల్వలో నీరు నిల్వ ఉండటం, కాల్వలు లేని ప్రదేశాలలో రోడ్డుపైనే మురుగు నీరు పారడం వల్ల అస్తవ్యస్తంగా ఉంది. పారిశుద్ధ్య కార్యక్రమాలు జరిపించవలసిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇళ్ల మధ్య మురికి నీరు బయటికి పోకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది, దోమ కాటు వలన జ్వరాలు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల మండలంలోని కట్టవారిపాలెం గ్రామానికి చెందిన ఒక యువకుడికి డెంగీ జ్వరంతో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కొండపిలో జ్వరంతో ఒక యువకుడు మృతి చెందాడు. పెరిదేపిలో కాలనీలో కాలనీ వాసులు జ్వరాల బారిన పడ్డారు. అన్ని ప్రాంతాలలో తూతూ మంత్రంగా బ్లీచింగ్ చల్లి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వర్తించి ప్రజలను అనారోగ్య బారి నుంచి కాపాడాలని కోరుకుంటున్నారు.



పెరిదేపి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం

ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలి..



కొండపి, పెరిదేపి, నెన్నూరుపాడు గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండటం వలన జ్వరాలు తీవ్రంగా వస్తున్నాయి. వెంటనే అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను కాపాడాలి. జ్వర పీడిత గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.

– కేజీ మస్తాన్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ఓటు హక్కుతో మెరుగైన ప్రజాస్వామ్యం


కనిగిరిలో సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న చైర్మన్ గఫార్, డీఏఓ, కమిషనర్

- జాతీయ ఓటర్ల దినోత్సవం
- ర్యాలీ చేసిన అధికారులు, విద్యార్థులు

పొన్నలూరు/సింగరాయకొండ/మర్రిపూడి/టంగుటూరు/కొండపి: ఓటు హక్కుతో మెరుగైన సమాజాన్ని ఎన్నుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయా మండల కేంద్రాల్లో అధికారులు, విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని పొన్నలూరు ఎంఈఓ రవిచంద్రబాబు అన్నారు.

☛ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన ఉద్దేశం అని కొండపి రిటర్నింగ్ అధికారి అరవ కుమార్ అన్నారు. కొండపిలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని తహసీల్దార్ పీ మురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థులతో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించి ఓటు అమ్ముకోమని ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నేషనల్ ఓటర్స్ డే-2025 సందర్భంగా ఆకారంలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వృద్ధ ఓటర్లకు సన్మానం చేశారు. జూనియర్ కళాశాలలో కార్యక్రమంలో ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ డేవిడ్, ఎంపీడీవో ఆఫీస్ ఏవో రామకృష్ణ, ఏఎస్ఐ అంకారావు, ఏపీఎం గోపీనాథ్, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

☛ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని బాలిరెడ్డిపాలెంలో విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బీఎల్ఓ కొప్పోలు జయరావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

☛ సింగరాయకొండలో తహసీల్దార్ టీ రవి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి కందుకూరు రోడ్డు వరకు ర్యాలీ చేశారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈవోలు కే శ్రీనివాసరావు, ఏ శ్రీనివాసరావు అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

☛ మర్రిపూడిలో తహసీల్దార్ జ్వాల నరసింహారావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు అగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎంవీ రంగయ్య, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని జరుగుమల్లి తహశీల్దార్ బీ జనార్దన్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. డీటీ తహశీల్దార్ ప్రసన్నేశ్వరి, ఏఎస్ఓ సుబ్రమ్మణ్యం, ఎంఈవో నాగేంద్రవదన్ పాల్గొన్నారు.


వెలిగండ్లలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు

ప్రతిఒక్కరూ ఓటు ఆవశ్యకత గుర్తెరగాలి..

కనిగిరిరూరల్/పామూరు/పీసీపల్లి/హనుమంతునిపాడు: ఓటు ఆవశ్యకతను ప్రతి ఓటరు గుర్తెరిగి తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని పామూరు డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంఈవో గరికపాటి కరుణకుమారి, జీహెచ్ఎస్ హెచ్‌యం ఎం.రామస్వామి అన్నారు. జాతీయ ఓటర్లదినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన పామూరులోని జెడ్పీహెచ్ఎస్ వద్ద నుంచి కందుకూరు బస్టాండ్ సెంటర్ వరకు ఓటరునైనందుకు గర్విస్తున్నా అనే నినాదంతో ఓటు ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ ఏఓ చెన్నకేశవరెడ్డి, కేటీవీ నరసింహారావు, స్రవంతి, సుచరిత, ఆదాంబీ, ఆర్.సుధాకర్‌రెడ్డి, నూనె ప్రసాద్, పాల్గొన్నారు.

☛ సీఎస్ పురంలో తహసీల్దార్ పొన్నరుసు వెంకటేశ్వర్లు, ఎంఈఓ జె.ప్రసాదరావులు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీ వెంకట్రావు, వీఆర్ఏలు, ఓటర్లు పాల్గొన్నారు.

☛ హనుమంతునిపాడులో డిప్యూటీ తహసీల్దార్ కే కిషోర్‌రెడ్డి ఓటు హక్కుపై మాట్లాడారు. అనంతరం ఆయన విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎస్. రమణయ్య, పెద్దిరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

☛ పీసీపల్లిలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ఉషా పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది ఓటేనని ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈమె వెంట ఎంఈఓ శ్రీనివాసచారి, వీఆర్ఓ రఫీ, వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

☛ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో డీఏఓ బాలజీ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ రవి శంకర్, కమిషనర్ డానియల్ జోసఫ్, ఎన్జీవో సంఘ అధ్యక్షుడు పి వీ రమణారెడ్డిలు మాట్లాడారు. అనంతరం వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీల్లోని విజేతలకు బహుమతులు పంపిణీ, సీనియర్ సిటిజన్‌లకు సన్మానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవిచంద్ర, జీ రమేష్, ఎంఈఓలు రాజాల కొండారెడ్డి, యుపీ నారాయణరెడ్డి, సంజీవి, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల (కనిగిరిరూరల్): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ సువర్ణ అవగాహన కల్పించారు. కర్యాక్రమంలో ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి రామిరెడ్డి, సర్పంచ్ తాతపుడి సురేష్ పాల్గొన్నారు.

☛ టంగుటూరు మండలంలోని జమ్ములపాలెం హైస్కూల్‌లో హెచ్ఎం శ్రీనివాసరావు ఓటర్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఓటు హక్కను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ వెంకటరావు, వీఆర్వో లక్ష్మి, పీడీ అశోక్ బాబు, ఉపాధ్యాయులు వాసంతి, సరస్వతి, సుకన్య అన్నపూర్ణ రమణ రమణ రాబర్ట్ రమేష్ తదితరులు శ్రీను పాల్గొన్నారు.



పామూరులో ర్యాలీ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు


హెచ్ఎంపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు

మర్రిపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు


కొండపిలో ఓటుహక్కు అవగాహన ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు


సీఎస్‌పురంలో ర్యాలీ చేస్తున్న తహసీల్దార్, ఎంఈఓ, ఓటర్లు


బాలిరెడ్డిపాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు


సింగరాయకొండలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు


జమ్ములపాలెంలో అవగాహన కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు


పీసీపల్లిలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ ఉషా

పశువుల ఉత్పాదకత పెంపే లక్ష్యం

టంగుటూరు: పశువుల ఉత్పాదకతను పెంచే లక్ష్యంగా పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి డాక్టర్ బేబీ రాణి అన్నారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో పశు వైద్యశిబిరాన్ని ఆమె శనివారం సందర్శించారు. శిబిరంలో మొత్తం 371 పశువులు, కోళ్లకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ఇందులో 27 గేదెలకు చూడి పరీక్షలు, 18 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. 70 దూడలు, 140 పెద్ద పశువులకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తాగించారు. అనంతరం కొణిజేడు పశు వైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ పశు సంరక్షణలో సరైన పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ప్రయోగశాల ఉపసంచాలకులు జగత్ శ్రీనివాస్, డాక్టర్ హరమ్మశ్రీ, రైతులు వేముల రమేష్, కే. సుబ్బారావు, సిబ్బంది శివ, కిషోర్, వనజ, పద్మ, అనిల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.


పశువులకు పరీక్షలు చేస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి బేబీ రాణి

విద్యార్థులకు పరిశుభ్రత అవసరం

కనిగిరిరూరల్: విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే నాయబ్ రసూల్ సూచించారు. శనివారం పట్టణంలోని పలు పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో తప్పని సరిగా డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేసి, ఏపూట కాపూట పరిశుభ్రం చేయాలన్నారు. వాటర్ ట్యాంకులు, వాష్‌రూమ్స్ ఫినాయిల్ తదితర వాటితో శుభ్రం చేయాలన్నారు. దీనిపై వారంలో ఒక రోజు ప్రత్యేక అంశంగా బోధించాలన్నారు. విద్యార్థుల పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే నిబంధనల ప్రకారం పాఠశాలలపై చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రిపబ్లిక్ డే నేడు

కనిగిరిరూరల్: 76వ గణతంత్ర దిన వేడుకలను ఆదివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ కార్యాలయ ప్రతినిధి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. కావున పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులందరూ తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.

పిల్లలకు ఆధార్ నమోదు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ పార్వతి

పామూరు: తల్లిదండ్రులు 0–6 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ విధిగా ఆధార్ నమోదు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి అన్నారు. మండలంలోని పడమటి కట్టకిందపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ 3–6 ఏళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపాలన్నారు. ఉదయం 10 గంటలకు బాలసంజీవిని, పోషణ ట్రాకర్ యాప్‌లో హాజరును పూర్తిచేయాలని, సరుకులు కేంద్రానికి వచ్చిన వెంటనే రసీదులను యాప్‌లో నమోదుచేయాలన్నారు. కార్యక్రమంలో షేక్.రజియాబేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

జేసీ నుంచి ప్రశంస పత్రం అందుకున్న శ్రీకాంత్



కనిగిరిరూరల్: స్థానిక ఆర్డీవో ఆఫీసులో ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న మోడి శ్రీకాంత్ యాదవ్ శనివారం జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. నియోజకవర్గ ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ అయిన శ్రీకాంత్ సార్వత్రిక ఎన్నికలు, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 నేపథ్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియలో ప్రతిభ కనబరిచినందుకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రశంస ప్రతాన్ని అందచేసి అభినందించారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి వేడుకలు



కనిగిరిరూరల్: అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో మీరయ్య అధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ అంధులు చదువుకోవడానికి వీలుగా లిపిని కనుగొన్న గొప్ప వ్యక్తి బ్రెయిలీ అని కీర్తించారు. దివ్యాంగులు మనో ధైర్యంతో, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాంక్షించారు. అనంతరం సంఘ నాయకులు అంధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుదాస్, ఏడుకొండలు, సింగయ్య, ఏఎంసీ మాజీ డైరక్టర్ బొట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పామూరు: సీపీఎం రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు సయ్యద్ హనీఫ్ పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం పార్టీ మండల కార్యదర్శి షేక్.ఖాదర్‌బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్ట ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో 1 నుంచి 3వ తేదీ వరకు నెల్లూరులో మహాసభలు జరగనున్నాయని తెలిపారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలు, విద్యుత్ సంస్కరణలపై సెకీ ఒప్పందాల రద్దు, విభజన హామీలు అమలు, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఐదు జీపు జాతాలు నెల్లూరుకు చేరుకుంటాయన్నారు. రాష్ట్ర మహాసభలకు సీపీయం జాతీయ నాయకులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో షేక్. అల్లాబక్షు, వై.వీరనారాయణ, గౌస్‌బాషా, కే.శంకర్, మహబూబ్‌పీరా పలువురు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదాలు


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్

హనుమంతునిపాడు: మండల పరిధి దాసరిపల్లి ఎస్సీకాలనీలో శనివారం జరిగిన బలసాని ఏసేబు (లేట్) రూతమ్మ మూడో కుమారుడు బలసాని శేఖర్, స్వాతి వివాహ వేడుకలో కనిగిరి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాలనారాయణ యాదవ్ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసలరెడ్డి, గ్రామ సర్పంచ్ భవనం క్రిష్టారెడ్డిలు పాల్గొని వధువరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌పార్టీ నాయకులు యూత్ అధ్యక్షుడు బీ కృష్టారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, రుద్రపాటి రాజు, వైఎస్సార్ పార్టీ నాయకులు సానికొమ్ము వెంకటేశ్వరెడ్డి ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడు కొండలరెడ్డి, బీ లక్ష్మీరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, పొలిచర్ల ఇరిమియ్య, వి .గురవయ్య, రమేష్, బలసాని యకోబు, బలసాని రాజేష్ తదితరులు ఉన్నారు.

అట్రాసిటీ కేసును విచారించిన డీఎస్పీ


విచారణ చేస్తున్న డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

పొన్నలూరు: స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ విచారణ జరిపారు. మండలంలోని చౌటపాలెం ఎస్సీ కాలనీకి చెందిన చుండి విజయ్‌కుమార్ గ్రామంలో కూలీ పనికి వెళ్లి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన పాతూరు కోటయ్య ఎదురుపడి తన దగ్గరకు పనికి రావాలని అడగగా విజయ్‌కుమార్ కుదరదని చెప్పంతో దుర్భాషలాడి, కులం పేరుతో దుర్భాషలాడి తనపై దాడి చేయడంతో చికిత్స కోసం కందుకూరు ఏరియా వైద్యశాలలో చేరాడు. దీంతో హాస్పిటల్ సమాచారం మేరకు పొన్నలూరు పోలీస్ స్టేషన్‌లో అట్రాసిటీ కేసు నమోదు చేయగా శనివారం డీఎస్పీ, ఎస్సై అనూక్ గ్రామంలో సాక్షులను విచారించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలో శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు.

హెల్మెట్‌తో ప్రాణాలకు రక్ష


హెల్మెట్లు పంపిణీ చేస్తున్న ఎన్‌హెచ్ పీడీ విద్యాసాగర్, సీఐ హజరత్తయ్య

టంగుటూరు: ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను.. ఎదుటివారి ప్రాణాలు కాపాడాలని నేషనల్ హైవే అథారిటీ ఎన్‌హెచ్-16 పీడీ విద్యాసాగర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ టంగుటూరు టోల్ ప్లాజా వద్ద 36వ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో శనివారం వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు అతివేగం, మద్యం తాగి వాహనం నడపటం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ అధికారిణి సులోచన, టీం లీడర్ సురేష్, ప్రాజెక్ట్ ఇంచార్జి శివకుమార్, సింగరాయకొండ సీఐ హజరత్తయ్య, మేనేజర్లు నాగరాజు, ఆనంద్ సింగ్, సాంబయ్య, షేక్ బాసిత్, పీఆర్వో నరసింహారావు, ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

ఈ క్రాప్‌తో ఉపయోగాలు

హనమంతునిపాడు: ఈ క్రాప్ నమోదుతో రైతులుకు పలు రకాల ఉపయోగాలు ఉంటాయని కనిగిరి డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని వేములపాడు రైతు సేవా కేంద్ర పరిధి మహమ్మదాపురం వ్యవసాయ పొలాల్లో ఈ-క్రాప్ చేసిన పొలాలను ఆయన పరిశీలించారు. సీజన్‌లో ఏఏ పంటలు సాగు చేశారు ?. ఎంత విస్తీర్ణంలో సాగు చేశారని రైతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో గోపికృష్ణ, వీఏఏ ఏడుకొండలు, రైతులు ఉన్నారు.

రీ సర్వేపై రైతులకు అవగాహన

సీఎస్‌పురం (పామూరు): ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పొన్నరుసు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కొండబోయినపల్లె గ్రామంలో శనివారం భూ రీసర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల రీసర్వే చేసేందుకు రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లోకి వచ్చినప్పుడు రైతులు సంబంధిత పత్రాలతో సిబ్బందికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రక్తదానంతో ఆదుకున్న యువకులు


రక్తదానం చేస్తున్న యువకుడు

కనిగిరిరూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆపరేషన్ సమయంలో రక్తం అత్యవసరమైన ఇద్దరు క్షతగాత్రులకు స్నేహహస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు శనివారం రక్తదానం చేసి ఆదుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు డి సుధీర్ బాబు రక్తదాతలు హరి నారాయణ, మహేంద్రలను అభినందించారు. యువత రక్తదానంపై అపోహలు వీడి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు.